మానవుని మాధవుని చెంతకు చేర్చే

# మోక్షమార్గదర్శిని




భక్తి ఎక్కడో..
భగవంతుడక్కడ...
దేవుళ్ళు

మోహన్‌పబ్లికేషన్స్ వారి గంథాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో

Devullu.com

# మోక్షమార్గదర్శిని

**మానవుని మాధవుని చెంతకుచేర్చే మోక్షమార్గదర్శిని**

**మానవ జీవనయాన ప్రయాణములో మోక్ష కర్మసాధనకు పితృ దేవతా మరియు దేవతారాధనలో ఆచరించాల్సిన ఆచరణాత్మకమైన మహోత్కృష్టమైన మార్గదర్శిని (దేవ,పితృ,మనుష్య,భూత,పశుయజ్ఞ క్రియలు మరియు గోసేవ, గోపూజాది కర్మానుష్ఠాన క్రియల వివరణాత్మక గ్రంథము)**


**రచయిత- సంకలనకర్త**

**కొండపల్లి వెంకటేశ్వర్లు, M.A., LLB.,**

**విశ్రాంత లెక్చరర్,**

**డోర్‌నెం. 32-11-715, 7/3 శ్రీనగరు,**

**గుంటూరు - 522 002**





# మోహన్ పబ్లికేషన్స్

**అజంతా హోటల్ ఎదురుగా,**

**కోటగుమ్మం, రాజమహేంద్రవరము -533 101.**

**2019** **వెల : 108-00**



భక్తి ఎక్కడో.. భగవంతుడక్కడ...

దేవుళ్ళు

**మోహన్‌పబ్లికేషన్స్ వారి గ్రంథాలు**

**ఇప్పుడు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకొనవచ్చును**

**భక్తి, జ్యోతిష, వాస్తు, వైదిక, స్మార్త, మంత్ర, తంత్ర, యంత్ర, ఆయుర్వేద, ధర్మ శాస్త్రాది గ్రంథములకు...**

**www.Devullu.com**

## మోక్షమునందాసక్తి గలవారు తెలుసుకొని ఆచరించాల్సిన ధర్మకర్మానుష్టాన ప్రక్రియలు

## ( పుణ్యపాపాలను గూర్చి విచారణా విభాగము )

### స్వయంభూ పుణ్య క్షేత్రప్రభావము

ఇతర స్థలములందు చేసిన పాపము స్వయంభూ పుణ్య క్షేత్రాలలో దాన,ధర్మ తపస్సుల వలన నశించును. పుణ్య క్షేత్రములందు చేసిన పాపములు వజ్రమువలె అంటిపెట్టుకొని ఉండును.

### పవిత్రమాసాల్లో దానాలు

నెయ్యిని కంచుపాత్రలో పోసి దక్షిణతో సహాదానం ఇస్తే మంచిది. గోవును పెంచుకొనేవాళ్లకు గోవు దూడ వాటితో 6 నెలలకు సరిపోవు గ్రాసాన్ని (గడ్డిని) దానం చేస్తే మంచిది. కార్తిక,మాఘ మాసాల్లో కూష్మాండాన్ని దక్షిణతో సహా దానం చేస్తే భూదానం చేసిన దానితో సమానం. (కూష్మాండం= గుమ్మడికాయ). మాఘమాసంలో పౌర్ణమిరోజున కొత్తపాత్రలో బ్రాహ్మణునికి పాయసం దానంచేస్తే సంతాన దోషం తొలగి దీర్ఘాయువు కల్గుతుందని విష్ణుదేవుడు చెప్పాడు. కార్తీక మాఘ మాసాల్లో సాలగ్రామదానము సర్వ పాపాలను హరిస్తుంది.

### గోదానం విశిష్టత

గోదానం ఇచ్చేవ్యక్తి గోదానము పూర్తి అయ్యేంతవరకు ఏమి తినరాదు. లోకంలో మైలపడనివి లేక ఎంగిలి పడనివి మూడు. అవి 1. ఆత్మ 2. ఆవుదూడతో చేపిన తర్వాత తీసిన గోక్షీరము (ఆవుపాలు) 3. రావి విత్తనాలు (పక్షుల మలం ద్వారా వచ్చి మొలకెత్తుట.)

### తరింపచేసే దానాలు

తరింపచేసే దానాలు తొమ్మిది. అవి వరుసగా కన్యాదానం, విద్యా దానం, భూదానం, గృహదానం, కృష్ణాజినదానం, యజ్ఞోపవీతదానం, నూతన వస్త్రదానం, గోదానం, సాలగ్రామ దానం. ఈ దానాలు ఇచ్చిన వారిని పుచ్చుకున్నవారిని తరింపచేస్తాయి.

## స్వర్గానికి నేరుగా పోయేవారు

అన్నదానం చేసినవాడు, మంచినీరు ఇచ్చినవాడు, రోగికి ఉచితముగ చికిత్స చేయువాడు ఈ ముగ్గురు యజ్ఞములు చేయకుండానే స్వర్గమునకు పోవుదురు.

## దానం చేయాల్సిన సమయములు

అశ్విని, ధనిష్ట, శతభిషం నక్షత్రాల్లో దానంచేసిన రోగనివారణ అవుతుంది. సూర్యుడు కర్కాటక, మకర రాశులలో ప్రవేశించిన 8 గంటలోపు దానం చేయుట చాల విశేషదాయకం. చతుర్థశి, ఏకాదశి, కృష్ణాష్టమి, శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, శివరాత్రి, విజయదశమి, మకర సంక్రాంతి, గ్రహణ సమయాల్లో ఉపవాసం ఉండి ఉదయకాలం లేక సాయంసమయాల్లో దానం చేయాలి. ఇంకా పైన చెప్పిన దానాలు పర మాత్మ / పరమాత్మిక స్వయంభూ క్షేత్రాలై తిరుమల, శ్రీశైలం, అన్నవరం, కాశీ, కేదార్‌నాథ్, సింహాచలం, ఘటికాచలం (తమిళనాడులోని షోలింగర్) కాశీలాంటి క్షేత్రాల్లో దానం చేసిన అనంత పుణ్యం లభిస్తుంది. కురుక్షేత్రంలో గ్రహణ సమయంలో చేసిన దానాలు విశేష పుణ్యాన్ని ఇస్తాయి. వ్యక్తి మరణించే ముందు లేక మరణించిన తర్వాత 11 లేక 12వ రోజున లేక సంవత్సరీకం రోజున గోదానం, దీపదానం, సాలగ్రామదానం, తులసితో కలిపి బియ్యం (లేక నవధాన్యాలైనాసరే), గొడుగు, చెప్పులు, ఉదకం లాంటివి దానం చెయ్యాలి.

## గొప్పవిషయాలై ఎప్పడూ ప్రకాశించేవి

అన్నదానము, జలదానము, విద్యాదానముతో సమానమైన దానము, ద్వాదశితో సమానమైనతిథి, గాయత్రితో సమానమైన మంత్రము, తల్లితో సమానమైన దైవము లేదు. కావు తల్లిని సదా సేవించవలెను.

## పితృదేవతలకు సంబంధించిన దానాలు - తర్పణాలు

ఈ పుస్తక విభాగంలో పితృదేవతలకు సంబంధించిన పూర్తి సమాచారం "పితృదేవతార్చన-తర్పణాలు" లోచూడగలరు.

ప్రతి సంవత్సరం భాద్రపద బహుళ అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజు. ఆ రోజున పితృదేవతల నుద్దేశించి పితృ తర్పణాలు,పిండ ప్రదానాలు, దానాలు చేయాలి. మన పూర్వీకులను తలచు

## ఓంకారోపాసన సర్వసిద్ధి ప్రదము

పరబ్రహ్మ స్వరూపమైన ప్రణవమంత్రాన్ని (ఓం కారము) జీవిత పర్యంతము జపించవలెను. అది హ్రస్వమనియు, దీర్ఘమనియు, ప్లుతమనియు త్రివిధములైన ఉచ్చారణము కలది. హ్రస్వముచే సమస్త పాపములు భస్మ మగును.దీర్ఘము మోక్షదాయకము. ప్లుతముచే సర్వసిద్ధి యగును.

## నిండుచూలాలు చేయకూడనివి

ఇంట్లో దైవ సంబంధ కార్యమేదైనా స్త్రీలు చేస్తున్నపుడు అనగా నైవేద్యము, పాత్రలు శుభ్రం చేయుట, పూలుకట్టుట లాంటి పనులు 5వ మాసం వరకు చేయవచ్చు. ఆ తర్వాత చేయరాదు. ఎందుకంటే 6వ మాసంలో జీవాత్మ పిండంలోకి ప్రవేశిస్తాడు కాబట్టి గర్భిణీ స్త్రీలు 6వ మాసం నుండి స్వంతంగా జప, ధ్యానాదులు చేసుకోవచ్చు. గర్భరక్షాకర మంత్రాన్ని, సంతాన సౌభాగ్యకర మంత్రాన్నిగర్భంపై చేయివుంచి ధ్యానించాలి.

## స్త్రీలకు ఋతుకాలమందు నియమాలు

శాస్త్రము కర్మకాండ యనియు, జ్ఞానకాండయనియు రెండు విధములు. కర్మకాండ ననుసరించిన కార్యములు ఋతుకాలమున (7రోజులు) చేయరాదు. అవి యాజ్ఞది క్రతువులు, దేవతార్చనము, పవిత్ర గ్రంథపారాయణము భజన, కృష్ణాజినంపై కూర్చుండుట లాంటివి చేయరాదు. బ్రహ్మ ధ్యానం మాత్రం మానసికంగా చేయవచ్చు. అశుచితో ఉన్ననూ పరమాత్మ ధ్యానము మానసికంగా చేయదగును.

## ఆత్మే పరబ్రహ్మము

లోకముకంటే దేహము, దేహము కంటే ఇంద్రియాలు, ఇంద్రియాల కంటే మనస్సు, మనస్సుకంటే బుద్ధి, బుద్ధికంటే పరమైనది పరమాత్మ (ఆత్మ). అదే పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మాన్ని అనవరతము చింతించదగును. ధ్యానించదగును. అర్చించ దగును.

## నవవిధ భక్తి మార్గాలు

నవ విధ భక్తిమార్గాలు ఇవి; శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యము, ఆత్మనివేదనము, వీని ద్వారా భక్తుడు భగవంతుని చేరవచ్చు.

## పాపం ఆశ్రయించే స్థానాలు

శరీరంలో మనుష్యుల పాపం రెండు స్థానాల్లో ఆశ్రయించి ఉంటుం దట. 1 గోళ్లు 2 తలవెంట్రుకలు అందుకే పాపాలు ఆశ్రయించియున్న వెంట్రుకలను దేవతా తీర్థములందు విడువడము జరుగుతుంది. అలాగే గోళ్లను తీసివేస్తాము. గోళ్లను తిధి,నక్షత్రాలనుచూచి తొలగించాలి. (పాద ములందుకూడ పాపము ఆశ్రయించి ఉంటుంది.)

## గోత్రము తెలియనివారి గోత్రము

గోత్రం తెలియనివారు భగవంతుని గోత్రంగాని, కశ్యప ప్రజాపతి గోత్రమైన "కాశ్యపస" గోత్రాన్నిగాని, గురువు తండ్రితో సమానముగాబట్టి గురువుగారి గోత్రాన్ని గాని తన గోత్రంగా చెప్పవచ్చు.

## గోవు, గోమూత్రం పరమ పవిత్రం

గోమూత్రం పరమపవిత్రం. సర్వపాపరహితం. వ్రతాలు, హోమాలు, పూజాదికాల స్థలంలో తప్పక మార్జినమొనరించాలి. ప్రతిరోజు ఆచమన పూర్వకంగా తీసుకోవాలి. గోమూత్రం ఇంట్లోను, శిరస్సుపైన, శరీరంపైన స్నానానికి ముందు, తర్వాత చల్లుకోవాలి. గోవు గోమూత్ర విసర్జన సమ యంలో తోకను తనశిరస్సుపై తాడన మొనర్చుకొన్నవారికి అనంత పుణ్యం కల్గుతుంది. గోవు తన దూడను ఈనే సమయంలో భగవన్నామ స్మరణతో మూడు ప్రదక్షిణలు చేయుట సర్వపాపహరము, భూమండలం ఏలినపుణ్యం, స్వర్గప్రాప్తి కల్గుతుంది.

## క్షౌరకాల నిర్ణయం

క్షౌరం సోమ,బుధ,శుక్రవారాల్లో శుభం. సోదరీమణులున్నవారికి శుక్ర వారం క్షౌరం మంచిదికాదు. నైధనతార యందును, మఘ, కృత్తిక, అనూ రాధ, రోహిణి, ఉత్తరఫల్గుణి,జన్మ నక్షత్రమందును, ఉత్తర, ఉత్తరాభాద్ర నక్షత్రములందును, వ్యతీపాత యోగమందును, కర్కాటక, కన్య,కుంభ, ధనుః, మీనలగ్నముల కాలమందును, భార్య 6వ నెల గర్భం ప్రారంభమైన రోజునుండి ప్రసవకాలము వరకు, వివాహానికి పూర్వదినమునందును, చవితి, చతుర్థశి, షష్టి, పాడ్యమి,అష్టమి,నవమి, అమావాస్య తిధులందు క్షౌరం మంచిదికాదు. తూర్పు ముఖంగా క్షౌరం చేయించుకోవాలి. దేవతా

## పుష్కరాల స్నానాలు - విశిష్ఠత

బృహస్పతి 12 రాశులలో ప్రవేశించిన మొదటి 12 రోజులు ఆది పుష్కరాలుగాను, చివరి 12 రోజులు అంత్యపుష్కరాలుగాను భావిస్తారు. ఈ సంవత్సరం రోజులు బృహస్పతి, పుష్కరునితోబాటుగ సమస్త దేవతలు నదీ జలాల్లో స్థిరంగా ఉంటారు. ఈ రోజుల్లో ముందు ఇంట్లో స్నానం చేసి ఉతికిన లేక కొత్తబట్టలు ధరించి నదిలో స్నానం చేసే ముందు నదీమతల్లికి, గంగాదేవికి నమస్కరించి తన పాదాలుపెట్టి స్నానం చేస్తున్నందుకు క్షమించమని ప్రార్థించాలి. నదిలో ప్రవేశించి గంగా స్మరణంతో 3 మునకలువేసి ముందు దేవతలకు (ఇది ఇంటిలో పూజతో సమానం) అర్ఘ్యం మరియు తర్పణం ఇవ్వాలి. (సూర్యునకు, గంగకు, క్షేత్రపాలకునకు, ఇష్టదేవతలకు) సమస్త పుష్కరిణులకు,నదీమ తల్లులకు భక్తితో నమస్కరించాలి. స్వంతంగా చేయు టకు చేతకానపుడు సత్ బ్రాహ్మణులతో నది ఒడ్డునతర్పణాలు, శ్రాద్ధము అర్పించాలి. ఈ తర్పణాల్లో నువ్వులతో బాటు ఆవుపాలు, పచ్చకర్పూరం, గంధం, నవధాన్యాలు ఉపయోగించుట ఉత్తమం. స్నానానంతరం 3 దోసిళ్ల జలం గట్టుపై ప్రోక్షించాలి. స్నానానంతరం పొడిబట్టలు ధరించాలి.పుష్కర నదీ తీరవాసులు పుష్కరకాలాన ఏ శుభకార్యాలు చేయరాదు.

## గంగానది విశిష్ఠత

గంగానదిని దర్శించుట చేతను, గంగానదిలో స్నానము చేయుట చేతను, గంగాదేవిని భక్తితో స్మరించుటచేతను, గంగాజలమును ఆచమన పూర్వకంగ త్రాగుట చేతను, మనుజునికి 7 తరాల ముందు వారిని, 7 తరాల వెనుక వారిని సైతము తరింపజేయుచున్నది గంగానదీమాత.

### పరమపావని గంగాదేవి దివినుండి భువికి దిగివచ్చిన రోజు దశాపహరదశమి

పదిరకాల పాపాలు నివారింపబడును. జ్యేష్టమాస శుద్ధ దశమిని దశాపహర దశమి లేక దశశాపహర దశమి అందురు. ఈ రోజే గంగావతరణము జరిగినరోజు. దశమి తిథినాడు, బుధవారంరోజున హస్తా నక్షత్రాన గంగామాత దివ్యలోకం నుండి భువికి దిగివచ్చిన రోజు. ప్రతి ఒక్కరు ఈ రోజున గంగలో స్నానం చెయ్యాలి. ముఖ్యంగా కాశీలో దశాశ్వమేధ్ ఘాట్‌లో స్నానం, జపం, అర్ఘ్యం, తర్పణాలు (దేవత లకు,

## రజస్వల దోష పరిహారాలు

రజస్వల దోషాలు పోవడానికి ముఖ్యంగా అనుకోకుండా తెలియక దేవతా విగ్రహాలను తాకిన దోషం. తెలియకుండా దేవళములలో బహిష్టు అయిన దోషము. వీటికి పరిహారాలు చేసుకోవాలి. 1. గురువారం ఏకాదశి రోజున అమ్మవారిని పసుపు, కుంకుమలతో అర్చన చేయడము 2. శ్యామలా దేవిని పూజించుట, శ్యామలా దండకము పారాయణ చేయుట 3.రామేశ్వరం సముద్రతీరంలోగాని, గుడిలోగాని దేవతార్చన చేసిన దోషం పరిహార మగును. ఏకాదశితో కల్సిన గురువారము రోజున దేవతా వ్రతాలు చేస్తే రజస్వల దోషాలు పరిహారమవుతాయి.

## శయనించే పద్ధతి

మంచంపైగాని, భూమిపైగాని శయనించే సందర్భంలో బోర్లాగాని వెల్లకిలాగాని నిద్రించరాదని శరీరశాస్త్రం చెబుతున్నది. నిద్రకుపక్రమించే సమయానికి శిరస్సును దక్షిణం లేక తూర్పువైపుకు, పాదాలు పడమరకు లేక ఉత్తరం వైపుకు ఉండేలాగ ఉంచి నిద్రకుపక్రమించాలి. నిద్రించే సమయంలో ఎడమవైపుకు (గుండె ఉండేభాగం) ఎక్కువ సమయం కేటాయించి నిద్రించాలి. తక్కువ సమయం కుడివైపుకు నిద్రించాలి. మహావిష్ణువు సంవత్సరంలో 6 నెలలు ఎడమవైపుకు, 6 నెలలు కుడివైపుకు వుండి యోగ నిద్రలో ఉంటాడని పురాణాలు ఘోషిస్తున్నాయి. నిద్రలేచిన వెంటనే ఎదురుగనో, ప్రక్కగనో దేవతా విగ్రహాలున్న, లేచిన వెంటనే నమస్కరించుకోవచ్చు. నిద్రలేచిన వెంటనే భూదేవికి, గురువుకు, సూర్యభగవానునికి, పరమాత్మకు నమస్కరించి మంచం దిగాలి. నిద్రించే ముందు పరాత్పరుని 5 నిమిషాలు ధ్యానించి నిద్రకుపక్రమించాలి.

## లక్ష్మీ-అలక్ష్మి స్థానాలు

లక్ష్మి మారేడు, తులసి, కడిమి పూవునందు, వైశ్యగృహమునందు, ఏనుగు, తెల్లని గుర్రము, శుభప్రదమైన ఆబోతు, శ్వేతఛత్రము, టెక్కము, ధ్వజము, వింజామరము, శంఖము, తామరకొలను, రాజభవనము, గంగా జలము, గోవులు, సదాచారవ్రతుడు, సలక్షణ గృహము, విష్ణువక్షస్థలము నందు లక్ష్మి నివసిస్తుంది.

## మంత్ర స్వీకారానికి శుభసమయాలు

మంత్రోపదేశానికి మంత్రం స్వీకరించే కర్త కనుకూలమైన నక్షత్రం ఉన్నరోజున, శుభమాసాలైన “ఆ కామావై” మాసములందు నిర్ణయిస్తూ, ఆ నిర్ణయించిన రోజున తిథి అష్టమిగాని, నవమిగాని, లేక చతుర్ధశి ఉండునట్లు చూసి బ్రాహ్మీముహూర్తమునగాని లేక మరేదైన శుభ సమయాన గాని లేక శివరాత్రి, విజయదశమి, రథసప్తమి, సూర్యగ్రహణాన, వ్యతీపాత యోగాన (ఉదయాన శ్రవణా నక్షత్రంతో కూడిన అమావాస్య ఆదివారం రోజు)గాని, శ్రీరామనవమి, శ్రీకృష్ణ జన్మాష్టమి రోజునగాని, వినాయక చవితి రోజునగాని మంత్రోపదేశము పొందిన శీఘ్రఫలాన్నిస్తాయి.

## తీర్థ ప్రసాదాల స్వీకరణ నియమం

దేవాలయాలందుగాని, ఇంట్లోగాని తీర్థప్రసాదాలను గ్రహించు సమయాన ముఖ్యంగా తీర్థగ్రహణ సమయాన తీర్థాన్ని కన్నులకద్దుకొని కూర్చొని తీసుకోవలె. నిల్చొని తీసుకోరాదు. ప్రసాదమును మాత్రము నిలబడిగాని కూర్చొనిగాని కన్నుల కద్దుకొని స్వీకరించవలె.

## నదీస్నానాలు చేయరాని కాలాలు

శ్రావణ, భాద్రపద మాసాల్లో నదీస్నానం చేయరాదని ప్రామాణిక గ్రంథాలైన ధర్మసింధువు, నిర్ణయ సింధువులు చెబుతున్నవి. ఎందుకంటే ఈ మాసాలు వర్షఋతువుకు సంబంధించినవి. వర్షఋతువులో వరదనీరు, మురికి నీరుతోటి విషజంతువులుంటాయి కాబట్టి ఈ మాసాల్లో స్నానం నదులందు కూడదని చెప్పడం జరిగింది.

## సాలగ్రామాల గొప్పతనము

సాలగ్రామాలను విష్ణువు 24 నామాల పేర్లతో పిలువబడతాయి. హిమశైల మందు గండకీనది మధ్యభాగమునందు యోజన విస్తీర్ణములో సాలగ్రామములు దొరుకును. నర్మదానది యందు కూడ దొరుకును. ఇక్కడే గాక ద్వారకాపురి సమీపాన గండకీతటియందు చక్రతీర్థ, నారాయణ, క్షేత్రమున సాలగ్రామములు దొరుకును. ఈ సాలగ్రామములు స్థలజన్యములు, జలజన్యములు అని రెండురకములు. నదియందు దొరికేవి జలజన్యములు. ఈ తీర్థ సమీపమున జనించినవి స్థలజన్యములు. శివుని

## అమెరికా (నాసా) వారిని ఆశ్చర్యానికి గురిచేసిన మంత్రపుష్పంలోని శివజ్యోతి

అమెరికాలో నాసా వారు 2012లో ప్రయోగాల ద్వారా పరమాత్మ స్వరూపమును మానవ హృదయంలో దర్శించి ఆశ్చర్యానికి లోనయ్యారట. నాసా వారి పరిశధనల ఫలితంగా లక్షల సంవత్సరాలనాటి భారతీయ మహర్షులు, గ్రంథస్తం చేసిన హృదయంలోని పరమాత్మ జ్యోతి స్వరూపాలు వివరాలను ఉన్నది ఉన్నట్లు నాసా వారు కనుగొన్నారు. వేదా ల్లోను, పురాణాల్లోను, గీతలోను, మంత్రపుష్పంలోను వెల్లడించిన పరమాత్మ శివజ్యోతి వివరాలు నాసావారు వెల్లడించిన స్వరూపవివరాలు ఒకటే అయి నాయి. ఇది ఆత్మస్వరూపము. మంత్రపుష్పంలో 'తస్య మధ్యే వహ్ని శిఖా అణియోర్ధ్వా వ్యవస్థితః' నీలతో యద మధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా నీవార శూకవత్తన్వీ పీతాభాస్వత్వణూపమా తస్యా శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః సబ్రహ్మ స్సశివ స్సహరి స్సేంద్రసోక్షరః పరమ స్వరాట్".....ఈ పరబ్రహ్మ శివజ్యోతి పసుపురంగులో అంగుష్ఠమాత్రంగా జ్యోతిరూపంలో హృదయకుహరంలో, అమిత తేజస్సుతో ప్రకాశిస్తుంటుంది. బొడ్డు నుండి పైకి జాన పొడవునున్న ప్రదేశమునను, గొంతునుండి గుండె దిగువకు జాన పొడవునున్న కూడలి యందు పరబ్రహ్మ జ్యోతి ప్రకాశిస్తూ ఉంటుంది.

## విజయదశమి శమీ వృక్ష (అపరాజితావృక్షము) పూజ

నవరాత్రుల్లో 9 రోజులు నిత్య దీపారాధన దేవీపూజ చేయాలి. దశమి రోజును విజయదశమి అంటారు. ఈ రోజున హిందువులు ఆచారరీత్యా హింసద్వారా ఆహారం భుజించుట (బలులు) మానెయ్యాలి. విజయదశమి రోజున అమ్మవారిని పూజించాలి. ఈ రోజున వార, తిథి, నక్షత్ర సంబంధం లేకుండా ఏకార్యమైన ప్రారంభించవచ్చు. ముఖ్యంగా విజయ దశమి రోజున సాయంత్రం సూర్యాస్తమయానికి 96 నిమిషాల ముందు అంతా శుభసమయమని శాస్త్రం చెబుతున్నది. ముఖ్యంగా సూర్యుడు అస్తమించే సమయానికి 48 నిమిషాల ముందు (మధ్యస్థ సమయము) ఏ శుభకార్యమైన దిగ్విజయంగా ప్రారంభం చేయవచ్చును. అలాగే విజయ దశమి సూర్యుడస్తమించిన సమయం నుండి రాత్రి కాలం వరకు గల సమయాన్ని అపరాజితా సమయమని అంటారు. ఈ సమయంలో శమీ వృక్షాన్ని (అపరాజితాదేవి వృక్షము) పూజించాలి. చండీమాతయే అపరాజితా

## పితృదేవతా విభాగము - పితృదేవతల అర్చన-తర్పణాలు

## పితృకర్మలలో ఆచరణీయ అంశాలు-విశేష దినాలలో పితృదేవతార్చన

పితృదేవతలకుగాని,సుమంగళిగ మరణించిన స్త్రీకిగాని మహాలయ అమావాస్యరోజునగాని, పితృతిధులలోగాని, వ్యతీపాత యోగమునందుగాని, మహాలయ పక్షాలలో వచ్చే వ్యతీపాత యోగ కాలాలందుగాని, మహాలయ పక్షాలలోవచ్చే పితృతిధులందుగాని శ్రాద్ధం, దానాలు, దశవిధ దానాలు ఇవ్వాలి. ఉప్పు, పెసరపప్పు, బియ్యంతో కలిపి ఉంచిన తులసిని, ధనం, నవధాన్యాలు, గోవు, సాలగ్రామాలు, గొడుగు, నీటిబందెలాంటివి ఇచ్చిన పితృదేవతలు సంతోషిస్తారు. శ్రాద్ధ దినమందు ఇస్తే మరీ మంచిది. సంక్రాంతి రోజున (పెద్దలపండుగ) ఇచ్చుట మరీ విశేషం. ఈ రోజుల్లో పితృదేవతలకు తర్పణాలు వదలాలి.మహాలయ పక్షంలో వచ్చే భరణీ నక్షత్రాన ఇచ్చిన పితృతర్పణం గయాశ్రాద్ధ ఫలం ఇస్తుంది.

## శాప విమోచన ఏకాదశి - పితృదేవతార్చన

ఫాల్గుణ మాస బహుళ ఏకాదశిని "శాపవిమోచన ఏకాదశి అంటారు. ఆ రోజు చేసే ఏ పూజాది క్రతువైనా పితృ, మాతృ,ఋషి; భూత, దైవ శాప విమోచనం కలుగుతుంది. ఈ రోజున పితృదేవతల నుద్దేశించి వ్రతము నాచరించవలె. పండితుడైన బ్రాహ్మణునిచే పితృదేవతలనుద్దేశించి వ్రతాన్ని చేసిన పితృశాపవిమోచనం, పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి, వారి ఆశీర్వచ నము లభిస్తాయి. అలాగే కుటుంబ క్షేమం కోసం సత్యనారాయణ వ్రతం, కేదార్‌నాథ్ వ్రతం లక్ష్మీనారాయణ వ్రతమాచరించిన ఆయుః ఆరోగ్య ములు కల్గుతాయి. ఐశ్వర్యాలతో వివిధ శాపాలున్న అవి నశించి పోతాయి.

## మాఘమాసంలో పితృదేవతార్చన-రథసప్తమి

మాఘమాసంలో శద్ధు సప్తమి (రథసప్తమిరోజు), మరియు షష్ఠి రోజుల్లో సూర్య నారాయణ, ఇతర దేవతా పూజిదికాలు, ధ్యానము చేసినా, అర్ఘ్యాలు, పితృదేవతా, ఋషి, దైవ,తర్పణాలిచ్చిన ఈ జన్మలో చేసిన 7 విధాలైన మహాపాపాలు నశించును. తల్లిదండ్రులు లేనివారు మాత్రమే రథసప్తమి రోజున పితృతర్ప ణాలివ్వాలి.

## పితృదేవతార్చనలో తప్పక ఆచరించాల్సినవి

పితృదేవతలకు తర్పణాలిచ్చేటపుడు తూర్పుదిక్కు వైపుకు తిరిగి కూర్చొని

## పితృపక్షంలో పితరులు వస్తారు

భాద్రపదమాస మహాలయ పక్షంలో (పితృపక్షాలు) పితృదేవతలు తమ వారికోసం తరలి భూలోకానికి వస్తారు. భాద్రపదమాస పితృపక్షం మొదటి రోజునుండి దీపావళి వరకు భూలోకంలో ఉంటారు. ఆ తర్వాత వారు తమ స్థానాలకు వెళతారు. ఎప్పుడైనా అవసరమైతేనే మరలా వస్తారు. దీపావళి రోజున పితృదేవతలకు, యమునికి, చిత్రగుప్తునకు పేరు పేరునా దీపాలు సమర్పిస్తారు.

## మహాలయ పక్ష అమావాస్య గొప్పతనము

పితృదేవతాప్రియం మహాలయపక్షం. ఇందునా మహాలయ అమావాస్య అత్యంత ప్రియమైనది. తిథి, నెల తెలియనివాళ్లు భాద్రపద అమావాస్యనాడు శ్రాద్ధ తర్పణాలు ఇవ్వాలి. పితృదేవతలందరు సోమలోకంలో ఉంటారు. పితృదేవతలకు దర్భ లేక పవిత్రము ధరించి (యజ్ఞోపవీతము ఉన్నా లేకపోయినా ఉండచ్చు) ఎడమకాలు మడచి దక్షిణాభిముఖంగ తిలాంజలి సమర్పించాలి. పితృదేవతలు మనోరూపంలో శ్రాద్ధ ప్రదేశానికి వచ్చి వాయు రూపంలో ఆహారాన్ని, తిలాంజలిని స్వీకరిస్తారు. దక్షిణాయణ కాలము పితృదేవతారాధనకు ముఖ్యకాలము.

## వసు, రుద్ర, ఆదిత్య రూప పితృదేవతార్చన

వసు (తండ్రి) రుద్ర (తాత) ఆదిత్య (ముత్తాత) రూపాలున్న మూడు తరాలవారిని మన బంధువర్గానికి మరియు శాశ్వతంగా పితృలోకంలో ఉన్న వసు,రుద్ర,ఆదిత్య రూపాలుగ ఉన్న శాశ్వత పితృగణానికి కూడ చెందుతాయి. ఈ పితృగణానికి పుట్టుక, మోక్షం ఉండదు. పితృలోక శాశ్వత నివాసులుగా ఉంటారు. మన 3 తరాల పితృగణం మాత్రం జన్మిస్తూ ఉంటారు. శ్రాద్ధంగాని, తర్పణంగాని ముందు తండ్రి తాతలకే పెట్టాలి. మనుజుడు యావజ్జీవం పితృకర్మలు ఆచరించాలి. ఉసిరికకాయ ప్రమాణంలో పిండం పెట్టాలి.

## తప్పిపోయిన బంధువులకు శ్రాద్ధకర్మ

తప్పిపోయిన వారు 16 సంవత్సరాలు రాకుంటే వారికి దినము,తర్పణాలు ఇవ్వవచ్చని శాస్త్రం చెబుతున్నది. అయితే దినము చేసే సందర్భంలో ఒక చిన్న సవరణ చేర్పుతో చెబుతారు. అదేమన "ఈ జీవి మరణిం

## ఎవరెవరికి ఏడాది సూతకముంటుంది

తండ్రి, లేక తల్లి మరణిస్తే, దశదిన కర్మ చేసినవారికి, వారి కొడుకులకు, కోడళ్లకు మనుములకు,మనుమరాళ్లకు మాత్రం ఏడాది సూతకం ఉంటుంది. మిగతా దాయాదులకు ఏడాది సూతకం ఉండదు. 11 లేక 12వ రోజు పెద్దకర్మతో వారికి మైలపోతుంది (దాయాదులకు).

## ఒరిస్సాలోని వైతరణి నది ప్రాశస్త్యము

ఒరిస్సాలోని వైతరణీ నదిలో పిండప్రదానం చేస్తే నరకంలోని వైతరణీ నదిని దాటేందుకు అవకాశం కల్గుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. అలాగే పుష్కరాల సమయాల్లో పిండప్రదానాలాచరించాలి. నదిని దర్శించే కాలంలో పిండప్రదానం, తిలతర్పణం, ఇవ్వాలని,తద్వారా పితృశాపం తొలగుతుంది. కాశి,ప్రయాగ, గయలలో పిండప్రదానం చేయాలి. మరణించిన తర్వాత సంవత్సరం దాటిన తర్వాత పై క్షేత్రాలలో తిథితో సంబంధం లేకుండానే పిండప్రదానం చేయవచ్చు. ప్రయాగలో శిరోముండనం చేయించుకోవాలి. అని పురాణ వచనము.

## భాద్రపదమాస ఏకాదశి ద్వాదశి

## పర్వదినాలు - పితృదేవతార్చన ప్రాముఖ్యత

భాద్రపద బహుళపక్షంలో ఎవరైనాసరే తమ పితరులకు పుణ్యలోక ప్రాప్తి కొరకు ముఖ్యంగా ఏకాదశినాడు ఏకాదశి వ్రతం చేసి ఆ వ్రతఫలాన్ని పితృదేవతలకు ధారపోయాలి. ఈ వ్రతాన్ని ఆడవాళ్లుకూడ చేయవచ్చుని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మరుసటి రోజు ద్వాదశరోజున పిండప్రదానము చేయాలి. స్త్రీలైతే పిండప్రదానము చేయకూడదుగాన, పితృదేవతల పేరు మీద అన్నదానము, గోవులకు ఆహారము పెట్టాలి. ఈ ఏకాదశి వ్రతము పితృదేవతల పేరుమీద చేయాలి.తద్వారా వారికి ఉత్తమ పుణ్యలోక ప్రాప్తి కల్గుతుంది.

## పుణ్యస్త్రీ మరణిస్తే శ్రాద్ధం పెట్టే విధం

పుణ్యస్త్రీ మరణిస్తే (సుమంగళి) పితృపక్షాలలో పెట్టాలనుకున్నపుడు ఆమెకు నవమిరోజున శ్రాద్ధం పెట్టాలని శాస్త్రాలు చెబుతున్నాయి. వివాహం అయిన వారికి మాత్రం కర్మలు, శ్రాద్ధం నిర్వహించాలి. వివాహం కాని

## పితృదేవతార్చనలో అపచారము / లోపాలున్న పితృదేవతలు శ్రాద్ధాన్ని స్వీకరించేందుకురారు

పితృదేవతార్చనలో తనకు స్తోమతలేని సందర్భంలో అప్పుచేసి పిండ ప్రదానం చేసినా లేక తనకు పూర్తి స్తోమతున్నా స్తోమతకు అర్హమైన రీతిలో ఆచరించకున్న మన పితరులైన తల్లి, తండ్రి పిండ స్వీకరణకు రారట వారి పితరులు వచ్చి పిండాన్ని స్వీకరిస్తారని శాస్త్రవచనము.

## తులసి ఆరాధనతో పితృదోష నివృత్తి

పితృదోషము నివారింపబడుటలో తులసి ఆరాధన అమోఘ ఫలితాన్ని స్తుంది. 9 ఆదివారాలపాటు తులసితో లక్ష్మీదేవినిగాని, విష్ణువునుగాని మూల మంత్రాలతోగాని సహస్రనామ లేక అష్టోత్తర శతనామాలతో పూజిస్తే పితృదోషం నివారింపబడుతుంది. పితృదోష నివారణలో తులసిపాత్ర అద్భుత మైనది. ఇదేకాలంలో తులసిచెట్టుకు 108 లేక 54 ప్రదక్షిణలను లేక 11 ప్రదక్షిణలు తులసి శ్లోకంతోగాని, లక్ష్మీనారాయణ మంత్రాలనుచ్ఛ రిస్తూ, ధ్యానిస్తూ నమస్కార భంగిమగా తిరగాలి. ఇలా పూజనాచరిస్తే పితృదేవతలు సంతోషించి పితృలోకం నుండే తమ సంతతి వారిని దీవిస్తారు. గురువును, మానవులను, గణపతిని తులసితో అర్చించ రాదు. శిరస్సుపై ధరించరాదు. శవాలపై తులసిదళాలను చల్లరాదు.

## శ్రాద్ధ మందు భోక్తలకున్న దోషాలను హరించే తులసి

పితృదేవతార్చనలో శ్రాద్ధకాలమందు భోజనంచేసే భోక్తలకున్న దోషా లను తులసి హరించివేస్తుందని గరుడపురాణం, ఇతర పురాణాలు తెలియచేస్తు న్నాయి. భోక్తలకు ఆస్మా, కుష్టు, ద్వితీయ వివాహిలాంటి అవలక్షణాలున్న, వారికి వడ్డించే పదార్థాలతోటి విస్తరిలో తులసిదళాలను వడ్డిస్తే ఆ దోషాలు నశిస్తాయని పురాణాలు తెలియచేస్తున్నాయి. శ్రాద్ధ క్రియలందు స్టీలు సామాను వాడరాదు. రాగిపాత్రలు, గ్లాసులు మాత్రం వాడాలి. ఒకవేళ స్టీలు సామానులు వాడిన ఆ దోషమును కూడ తులసి హరిస్తుందని శాస్త్ర ములు ఘోషిస్తున్నాయి.

## శ్రాద్ధము నేలపై పరచిన దర్భలపై మాత్రం పెట్టాలి

శ్రాద్ధము పళ్లెము లాంటి వాటిలో పెట్టరాదు.నేలపై దర్భలుంచి పెడితేనే పితృదేవతలు స్వీకరిస్తారు. ఉదాహరణకు భీష్ముడు తన తండ్రియైన

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Moksha+Margadarsini](http://kinige.com/book/Moksha+Margadarsini)**

* * *